


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం
24,డిసెంబరు 2022

Circulated by Hyderabad, Warangale , Khammam, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,



# స్వర్గానికి యముడు

## నవరస నటనా సార్వభౌమ కైకాల సత్యనారాయణ ఇక లేరు

### అనారోగ్యంతో స్వగృహంలో తుదిశ్వాస

### సినీ, రాజకీయ ప్రముఖుల నివాళి

### నేడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

### మూడు తరాల ప్రేక్షకుల అభిమానాన్ని పొందారు: సీఎం కేసీఆర్

### ఎన్టీఆర్‌తో కలిసి 101 చిత్రాలు

### యముడిగా ఎన్నో చిత్రాల్లో కైకాల

**విలనీతో భయపెట్టి, కరుణరసంతో కరిగించి, హాస్యంతో అలరించిన నవరస నటనాసార్వభౌముడు కైకాల సత్యనారాయణ (87) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. బంజారా హిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి కేసీఆర్.. కైకాల పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి, నటశిఖరానికి నివాళులర్పించారు. సీఎంతో పాటు మంత్రి తలసాని, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, బాల్క సుమన్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత ఎస్ వేణుగోపాలాచారి తదితరులు కైకాలకు నివాళులర్పించారు.**



పాత్ర ఏదైనా ఒదిగే నైజం.. నటనలో వైవిధ్యం.. విలక్షణ పాత్రలతో సుమారు ఆరు దశాబ్దాలపాటు తెలుగు ప్రేక్షకులను మెప్పించిన నవరస నటనా సార్వభౌముడు, మాజీ ఎంపీ కైకాల సత్యనారాయణ (87) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడువడంతో తెలుగు చిత్రపరిశ్రమ ఒక నటశిఖరాన్ని కోల్పోయింది. విలన్‌గా, తండ్రిగా, పౌరాణిక పాత్రల్లో ఒదిగి అత్యంత ఎత్తుకు ఎదిగిన కైకాల యముడి పాత్రల్లో తెలుగునాట చిరస్మరణీయుడిగా మిగిలిపోయారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీఆర్‌లతో పోటీపడి వందల చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. అగ్ర దర్శకులు మొదలు నేటితరం డైరెక్టర్ల వద్ద పనిచేసిన ఆయన అహంభావం ప్రదర్శించే వారు కాదని చిత్రసీమలో ఇప్పటికీ చెప్తుతుంటారు.తెలుగుజాతి గర్వించదగ్గ నటుడు: కేసీఆర్ విలక్షణ నటుడు, తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి కైకాల సత్యనారాయణ మృతి తీరనిలోటు

2లో



# రోడ్డు ప్రమాదంలో 16 మంది జవాన్ల దుర్మరణం

### నలుగురు సైనికులకు తీవ్ర గాయాలు

### ఉత్తర సిక్కింలో జరిగిన ఘోరం

### అదుపుతప్పి లోయలో పడిన వాహనం

న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రం సిక్కింలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జవాన్లు ప్రయాణిస్తున్న ఓ వాహనం ప్రమాదకర మలుపు వద్ద అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘటనలో 16 మంది జవాన్లు మృతిచెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మరణించిన వారిలో ముగ్గురు జూనియర్ కమిషన్డ్ అధికారులు ఉన్నారు. ఉత్తర సిక్కింలోని జెమా ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకొన్నది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హెలికాప్టర్‌లో దవాఖానకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో మొత్తం 20 మంది జవాన్లు ఉన్నారు. వందల అడుగుల ఎత్తు నుంచి లోయలో పడటంతో వాహనం పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకొన్న రెస్క్యూ సిబ్బంది, ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. జవాన్లకు చెందిన మూడు వాహనాల కాన్వాయ్ చట్టేన్ నుంచి

2లో



# మన సాగు దేశానికే మాడల్ : కేటీఆర్

### ప్రతి రైతుకూ ఫలాలు దక్కాలన్నాదే కేసీఆర్ లక్ష్యం

### రైతుబంధు, రైతుబీమా, ప్రాజెక్టులతో సాగు బాగు

### ఉచిత విద్యుత్, రైతు బంధుకే ఏటా 25 వేల కోట్లు

### సిరిసిల్ల రైతులతో టెలి కాన్ఫరెన్స్‌లో మంత్రి కేటీఆర్

### లక్షన్నర మంది రైతులతో ఏకకాలంలో మాటా ముచ్చట

కరీంనగర్: స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నదాతలకు అడుగడుగునా అండగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు తెలిపారు. దుక్కి దున్నటం మొదలు..

2లో

# కొత్త వేరియంట్లతో కేసులు పెరగవు

- దేశంలో ఎక్స్‌బీబీ, బీఎఫ్.7 ప్రభావం ఉండదు
- ప్రముఖ వైరాలజిస్ట్ గగన్‌దీప్ కంగ్
- బీఎఫ్.7తో ఆందోళన అవసరం లేదు
- సీనియర్ శాస్త్రవేత్త రాకేశ్ మిశ్రా



న్యూఢిల్లీ, డిసెంబరు: కరోనా కొత్త వేరియంట్ల ప్రభావంతో మన దేశంలో కొవిడ్ కేసుల్లో అంతగా పెరుగుదల ఉండదని ప్రముఖ

2లో

# ముగిసిన శీతాకాల పార్లమెంటు



న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాలు చైనాపై చర్చించకుండానే నిరవధికంగా వాయిదా పడ్డాయి. భారత్ భూభాగంలోకి చైనా చొరబాట్లపై పార్లమెంటులో చర్చకు అనుమతించాలంటూ ముగిసిన శీతాకాల పార్లమెంటువిపక్షాల ఆందోళనలు కొనసాగుతుండగానే గడువుకు ఆరురోజుల ముందుగా సమావేశాలకు ముగింపు పలికారు. నూతన సంవత్సర వేడుకలు, పర్వదినాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వాన్ని, లోక్‌సభ, రాజ్యసభ ప్రొసీడింగ్స్ అధికారులకు ఉభయసభల సభ్యులు చేసిన విజ్ఞప్తి మేరకు ఆ నిర్ణయం తీసుకున్నారు.

# జనం కోసం ..రాష్ట్రం కోసం..

# జగన్‌ను వెళ్లగొడదాం



- జీతాలే చెల్లించలేని ముఖ్యమంత్రి
- మూడు రాజధానులు కడతాడా?
- ప్రజల ఆస్తులు కొల్లగొడుతున్నారు
- అమరావతిలో 3లక్షల కోట్ల సంపద ఆవిరి
- జాబ్ క్యాలెండర్ పేరుతో యువతకు మోసం
- గంజాయి, మాదక ద్రవ్యాల రాజధానిగా విశాఖ
- ఉత్తరాంధ్రలో జగన్ గ్యాంగ్ పెత్తనమేంటి?
- వైసీపీ ప్రభుత్వంపై జనాగ్రహం పెరుగుతోంది
- సభకు వచ్చిన భారీ జనసందోహమే నిదర్శనం
- మిమ్మల్ని చూస్తుంటే ఉత్సాహం ఉరకలేస్తోంది

2లో



# కేంద్రం వైఫల్యాలను ఎండగడతాం

### ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరిస్తాం

### జనవరి 26 నుంచి హాత్ సే హాత్ కార్యక్రమం

### రాహుల్ యాత్ర చూసి భయపడుతున్న కేంద్రం

### పార్టీ ఆస్తుల వివరాలడిగిన అధిష్ఠానం: రేవంత్

# కేంద్రం వైఫల్యాలను ఎండగడతాం

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు అనుబంధంగా నిర్వహిస్తున్న 'హాత్ సే హాత్' కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజలకు వాటిని వివరిస్తామన్నారు. శుక్రవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో అన్ని రాష్ట్రాల సీఎల్పీ నేతలు, పీసీసీ అధ్యక్షులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రేవంత్‌రెడ్డితోపాటు సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క పాల్గొన్నారు. అనంతరం రేవంత్ విలేకరులతో మాట్లాడుతూ.. భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్‌గాంధీ దృష్టికి వచ్చిన సమస్యలపై సమావేశంలో చర్చ జరిగిందన్నారు. జనవరి 26 నుంచి జూన్ వరకు 'హాత్ సే హాత్' కార్యక్రమం సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చార్జిషీట్ విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. జిల్లా స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు ప్రజా ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. జనవరి 3, 4 తేదీల్లో జిల్లా నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆస్తులు, ఆక్రమణకు గురైన ఆస్తుల వివరాలతో నివేదిక అందించాల్సిందిగా అధిష్ఠానం ఆదేశించిందన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్రకు ప్రజల్లో వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక కేంద్రం కరోనా నిబంధనల్ని తెరపైకి తెచ్చిందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రకు బీజేపీ నేతలు భయపడుతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. రాహుల్ పాదయాత్ర ముగుస్తున్న నేపథ్యంలోనే పార్లమెంటు సమావేశాలను కావాలనే అర్ధాంతరంగా ముగించారని ఆరోపించారు.

## జనం కోసం ..రాష్ట్రం కోసం..

# జగన్‌ను వెళ్లగొడదాం

(మొదటి పేజీ తరువాయి)

విజయనగరం: 'నా రాజకీయ అనుభవం అంత లేదు నీ వయసు. నీ తండ్రి కంటే ముందే నేను ముఖ్యమంత్రిని అయ్యాను. నువ్వు నాకు కథలు నేర్పిస్తావా జగన్‌రెడ్డీ. రాజకీయం చేస్తే రాజకీయం చేస్తా. దోపిడీ చేస్తే దోపిడీదారుల గుండెల్లో నిద్రపోతా...' అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు విరుచుకుపడ్డారు. శుక్రవారం రాత్రి విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణంలో నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సభకు భారీగా తరలివచ్చిన జనసందోహం వైసీపీ ప్రభుత్వంపై జనాగ్రహానికి నిదర్శనమన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తానని చెప్పి... రాష్ట్ర రాజధాని అంటూ ప్రచారం చేస్తున్నారన్నారు కానీ విశాఖను గంజాయి, మాదకద్రవ్యాల రాజధానిగా మార్చేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని జగన్ ప్రభుత్వం మూడు రాజధానులు కట్టగలదా అని ప్రశ్నించారు. రిటైరైన ఉద్యోగులకు పీఎఫ్, జీపీఎఫ్, గృహరుణాలు వంటి బెనిఫిట్స్ కూడా అందించలేని అసమర్థ పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రజాధనాన్ని కొల్లగొట్టేవారిని వదిలిపెట్టాలా తమ్ముళ్లూ అన్నప్పుడు ప్రజల నుంచి 'వదిలిపెట్టొద్దు....' అని సమాధానం వచ్చింది. ఇంకా ఆయన ఏమన్నారంటే....

"విశాఖలో రూ.40వేల కోట్ల ఆస్తులను కొల్లగొట్టారు. ఇసుక దందాలు, భూ మాఫియాకు వైసీపీ పాల్పడుతోంది. ఉత్తరాంధ్రలో నాయకులు లేరా? బొత్సకు చేతకావడం లేదా?... ఇక్కడి నేతలు ఉండగా ఏ-2కి, వైవీ సుబ్బారెడ్డికి ఉత్తరాంధ్రను అప్పగించడమేంటి? బీసీల ప్రాంతమైన ఉత్తరాంధ్రలో జగన్ గ్యాంగ్ పెత్తనమేమిటి? టిడ్కో ఇళ్లను చివరి దశకు తీసుకొచ్చాం. వైసీపీ వాటి పూర్తి చేయలేకపోయింది. లబ్ధిదారులకు ఇళ్లను అందించకుండా వైసీపీ రంగులు వేశారు. జగన్ ఇలా రంగులు మార్చే ముఖ్యమంత్రి. ఈ సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూస్తుంటే టీడీపీ ప్రభంజనం కనిపిస్తోంది. ఈ జనాన్ని చూసి జగన్ కళ్లు తెరవాలి. సాక్షిని అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వ ధనాన్ని ప్రకటనల రూపంలో ఇస్తున్నారు. సాక్షి టీవీలో నా రాజాం మీటింగ్ ఫెయిల్ అయిందని ప్రచారం చేశారు. కళ్లుంటే ఇక్కడకు వచ్చి చూడాలి. బ్లూ మీడియా ఉంది. సాక్షి, టీవీ9, ఎన్‌టీవీ ఉన్నాయి. వీరికి ప్రజా సమస్యలు కనిపించవు. ప్యాకేజీ రాజకీయాలకు ఆ చానెళ్లను వాడుకుంటున్నారు.

విజన్ లేకుండా పోయింది

పేదవాడికి అన్నం పెట్టేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే వాటిని మూయించారు. విదేశీ విద్య లేకుండా చేశారు. చంద్రన్న బీమా, పెళ్లి కానుక, క్రిస్మస్, సంక్రాంతి కానుకలు లేకుండా చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. జాబ్‌కేలెండర్ బదులు జాబ్‌లెస్ కేలెండర్‌గా మార్చడంతో యువత ఆందోళనకు గురవుతోంది. అన్నిరంగాల్లో రాష్ట్రం దిగజారిపోయింది. మహిళలపై దాడులు, అత్యాచారాల కేసుల్లో మాత్రం ముందుంది. ప్రస్తుతం విజన్ అన్నదే లేకుండా పోయింది. ఇన్ని అక్రమాలు, దోపిడీలు చేస్తున్న సైకో సీఎం జగన్‌కు భారతరత్న ఇవ్వాలి. వైసీపీని ఓడించకపోతే ఈ రాష్ట్రానికి ఇవే చివరి ఎన్నికలు. సమయం లేదు మిత్రమా.. ప్రజా చైతన్యం రావాలి. ప్రతీ ఒక్కరూ బొబ్బిలి పులి కావాలి. పిడికిలి బిగించాలి. పేదవాడి రక్తాన్ని తాగే మామ జగన్‌ను ఇంటికి పంపేద్దాం. ఐటీ రంగంలో ఏపీకి రూ.వెయ్యి కోట్ల ఆదాయం లభిస్తోంది. తెలంగాణలో రూ.1.59 లక్షల కోట్లు వస్తోంది.

# కొత్త వేరియంట్లతో కేసులు పెరగవు

(మొదటి పేజీ తరువాయి)

వైరాలజిస్ట్, వెల్లూర్ క్రిస్టియన్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ గగన్‌దీప్ కంగ్ విశ్లేషించారు. భారత్‌లో ప్రస్తుతం ఒమిక్రాన్ వేరియంట్లు అయిన ఎక్స్‌బీబీ, బీఎఫ్.7 కేసులు చాలా తక్కువగా నమోదయ్యాయని, ఆ వైరస్‌లు అంతగా వ్యాప్తి చెందలేదని, వాటి ప్రభావంతో దేశంలో భారీగా కొవిడ్ కేసులు నమోదవుతాయని తాను అనుకోవడంలేదని ఆమె అన్నారు. ప్రస్తుతానికి మన దేశంలో పరిస్థితి బాగుందని, అయితే వైరస్ వైఖరిలో వచ్చే మార్పులను నిశితంగా గమనించాలని చెప్పారు. "ఎక్స్‌బీబీ, బీఎఫ.7లు ఇతర ఒమిక్రాన్ వేరియంట్ల లాంటివే. ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తాయి. అయితే, డెల్టా కంటే ఎక్కువ అనారోగ్యాన్ని కలిగించలేవు. ఒమిక్రాన్ వేరియంట్ బీఏ.5 సబ్ వేరియంట్ బీఎఫ్.7. ఇది ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాప్తి చెందుతుంది. ఇంక్యుబేషన్ కాలం తక్కువగా ఉండే ఈ వైరస్ వ్యాక్సిన్ తీసుకున్న వారిలో కూడా ఇన్ఫెక్షన్‌ను కలిగిస్తుంది. సాధారణ ఇన్ఫెక్షన్లను తట్టుకునే సామర్థ్యం చైనాలో చాలా తక్కువగా ఉంటుంది. అందుకే అక్కడ వైరస్ వేగంగా వ్యాపిస్తోంది" అని కంగ్ పేర్కొన్నారు. కాగా, భారత్‌లో బీఎఫ్.7 వైరస్ ప్రభావం విషయంలో ఆందోళన అవసరం లేదని సీనియర్ శాస్త్రవేత్త, బెంగళూరులోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జెన్‌టిక్స్ డైరెక్టర్ రాకేశ్ మిశ్రా తెలిపారు. అయితే ప్రజలంతా మాస్కులు ధరించాలని, గుమిగూడటం, గుంపులుగా చేరడం వంటివి చేయవద్దని సలహా ఇచ్చారు. "కరోనా విషయంలో భారత్ భిన్నమైన వేవ్‌లను ఎదుర్కొంది. చైనాలో అలా జరగకపోవడం వల్ల అక్కడ ఇప్పుడు కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. మనమంతా ఒమిక్రాన్ వేవ్‌ను ఎదుర్కొన్నందున బీఎఫ్.7 గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని రాకేశ్ మిశ్రా అన్నారు.

# మన సాగు దేశానికే మాడల్ : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పంట అమ్ముకొనే వరకు రైతులను కంటికి రెప్పలా కాపాడుతున్నామని చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల రైతులతో కేటీఆర్ శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని లక్షన్నర మంది రైతులతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాట్లాడారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. 24న జరిగే సిరిసిల్ల సహకార విద్యుత్తు సరఫరా సంఘం (సెస్) ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని నమ్మే సీఎం కేసీఆర్, దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు ఊహించేందుకు కూడా సాహసించని రీతిలో రైతుబంధు కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు.

**నాడు దండగ అంటే.. నేడు పండుగ చేశాం**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటి పాలకులు వ్యవసాయాన్ని దండగ అని నిర్లక్ష్యం చేస్తే.. తెలంగాణ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగ చేశారని మంత్రి కేటీఆర్ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం రాకముందు రైతుల పరిస్థితి ఎట్లుండె? ఈ రోజు ఎట్లున్నది? ఒకసారి ఆలోచించండి. 2014కు ముందు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎవరైనా చనిపోతే బంధువులు స్నానం చేయడానికి 5 నిమిషాలు కరెంటు ఇవ్వండి అని సెస్ వాళ్లను బతిమిలాడుకొనే పరిస్థితి ఉండె. నాడు వ్యవసాయం ఒక శిక్షగా ఉండేది. నీళ్లు లేవు. ఎప్పుడో పేరుకు మిడ్ మానేరు కడుతున్నామని చెప్పుడే తప్ప పని చేసింది లేదు. అన్నింటికి మించి గోదావరి జలాలు ఈ ప్రాంతానికి రావాలన్న కల, తీరని కలగానే మిగిలిపోతుందేమో అన్న పరిస్థితి ఉండె. కరెంటుకు ఇబ్బందే. నీళ్లకూ ఇబ్బందే. అలాంటి పరిస్థితుల నుంచి వ్యవసాయాన్ని కేసీఆర్ పండుగ చేశారు'అని తెలిపారు.

25 వేల కోట్లతో ఉచిత విద్యుత్తు, రైతుబంధు

ఉచిత విద్యుత్తు, రైతుబంధు కోసమే ప్రభుత్వం ఏటా రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తున్నదని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. 'కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకొన్న మొదటి ఆరు నెలల్లోనే విద్యుత్తు సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. నాడు రోజుకు ఆరుగంటలు కూడా సరిగ్గా రాని కరెంటు, నేడు 24 గంటలూ ఉంటున్నది. మరే రాష్ట్రంలో లేనివిధంగా రైతన్నల కోసం 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. ఉచిత విద్యుత్తు కోసం ఏటా ప్రభుత్వం పెడుతున్న ఖర్చు రూ.10 వేల కోట్లు. ఉచిత విద్యుత్తుకు సబ్సిడీని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నది. 75 ఏండ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఏ సీఎం, పీఎం చేయని ఆలోచన సీఎం కేసీఆర్ చేశారు. ఎకరానికి ఏడాదికి రూ.10 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తున్నది. రైతుబంధు ద్వారా ఇప్పటి వరకు 9 విడతల్లో రూ.57,882 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశాం. 10వ విడత వేస్తున్న నిధులు రూ.7,600 కోట్లను కలుపుకుంటే మొత్తం రూ.65 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే. రైతుబంధుతో రాష్ట్రంలో సుమారు 66 లక్షల మంది రైతులకు లబ్ధి కలుగుతున్నది. కేంద్రంతోపాటు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు రైతుబంధును స్ఫూర్తిగా తీసుకొని పథకాలు తెచ్చాయి. ఇంత పెద్ద పనిని గతంలో ఉన్నవారు ఎందుకు చేయలేదు? ఉచిత విద్యుత్తుకు ఏటా రూ.10 వేల కోట్లు, రైతుబంధు కోసం ఏటా రూ.15 వేల కోట్లు కలిపి రూ.25 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేస్తున్నది' అని వివరించారు.

సాగు ముఖచిత్రాన్నే మార్చేశాంతెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర వ్యవసాయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. 'అన్నదాతలను సంఘటితం చేసి చైతన్యపరచడానికి ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటుచేసి, ఒక్కో క్లస్టర్‌కు ఒక రైతు వేదికను నిర్మించాం. ఇలా రూ.572 కోట్లతో 2,601 రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించింది. పైసా కట్టే అవసరం లేకుండా ప్రతి రైతుకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పిస్తున్నాం.

# స్వర్గానికి యముడు

(మొదటి పేజీ తరువాయి)

అని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. విలక్షణ పాత్రలు, వైవిధ్య నటనతో మూడుతరాల తెలుగు ప్రేక్షకులను మెప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. బంజారాహిల్స్‌లోని కైకాల నివాసానికి వెళ్లిన సీఎం కేసీఆర్.. సత్యనారాయణ పార్థివదేహానికి నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'అగ్రశేణి నటుల్లో కైకాల సత్యనారాయణ ఒకరు. నవరస నటనా సార్వభౌమునిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొని అనేక అవార్డులు, సత్కారాలు అందుకొన్నారు. కైకాలతో నాకు గొప్ప అనుబంధం ఉన్నది. నాటితరం హీరోలతో పోటీపడుతూ చాలా అద్భుతంగా నటించేవారు. ఏ పాత్ర ఇచ్చినా అందులో రాణించి మెప్పించేవారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ కైకాలను కోల్పోవడం అత్యంత బాధాకరం. చివరివరకు కళామ్మతల్లిని నమ్ముకొని విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తి' అని కొనియాడారు. ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని, ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు. నివాళులర్పించిన వారిలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, మహమూద్ అలీ, తలసాని, శ్రీనివాస్‌గౌడ్, సత్యవతి, సబిత, మల్లారెడ్డి, ఎర్రబెల్లి, ప్రశాంత్‌రెడ్డి, కొప్పుల, గంగుల, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, మధుసూదనాచారి, పల్లా, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, బాల సుమన్, పార్టీ నేతలు ఎస్ వేణుగోపాలాచారి, దాసోజు, ఆంజనేయులు గౌడ్, ప్రతాని రామకృష్ణగౌడ్ తదితరులు ఉన్నారు. శనివారం మహాప్రస్థానంలో కైకాల అంత్యక్రియలు జరుగనున్నాయి.

'సిపాయి కూతురు'తో సినీరంగ ప్రవేశం కృష్ణా జిల్లా కౌతవరం గ్రామంలో 1935 జూలై 25న కైకాల సత్యనారాయణ జన్మించారు. సినీ అవకాశాల్ని వెతుక్కుంటూ మద్రాస్ వెళ్లిన ఆయన తొలుత ప్రసాద్ ప్రొడక్షన్స్ సంస్థలో సహాయ కళా దర్శకుడిగా కెరీర్‌ను ఆరంభించారు . 'కొడుకులు-కోడళ్లు' అనే సినిమాలో కీలక పాత్ర కోసం ఎంపికైనా ఆ చిత్రం ప్రారంభంకాలేదు. 'సిపాయి కూతురు' చిత్రం ద్వారా సత్యనారాయణ సినీరంగ ప్రవేశం జరిగింది.

**నవరస నట సార్వభౌమ**

తెలుగు సినీరంగంలో యస్వీరంగారావు తర్వాత ఆ స్థాయిలో పేరు సంపాదించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కైకాల సత్యనారాయణను అభివర్ణిస్తారు. యస్వీ రంగారావు పాత్రలపరంగా ప్రదర్శించిన వైవిధ్యం, విలక్షణత అంతా సత్యనారాయణ పాత్రల్లో కూడా కనిపిస్తుందన్నది విశ్లేషకుల మాట. విలన్ వేషంలో అత్యంత క్రూరత్వాన్ని ప్రదర్శించడం, సాత్విక పాత్రల్లో హృదయాల్ని కదిలించే అభినయం, హాస్య పాత్రలో గిలిగింతలు పెట్టించే నేర్పు సత్యనారాయణ సొంతం అని చెప్పొచ్చు. నవరసాల్ని తన అభినయంలో అలవోకగా పలికించే అసాధారణ ప్రతిభాశీలి కాబట్టే ప్రేక్షకులు ఆయన్ని 'నవరస నటసార్వభౌమ' అనే బిరుదుతో పిలుచుకున్నారు.



**దుష్ట పాత్రలకు చిరునామా..**

ఎన్టీఆర్ కృష్ణుడిగా నటించిన 'కృష్ణావతారం' చిత్రంలో దుర్యోధనుడి పాత్రను పోషించే అవకాశం కైకాల సత్యనారాయణకు దక్కింది. ఆ సినిమా తర్వాత వరుసగా ఆయన్ని దుర్యోధనుడి పాత్రలు వరించాయి. ఈ ప్రయాణంలో దుష్టపాత్రలకు చిరునామాగా భాసిల్లారు కైకాల. జానపదబ్రహ్మ విఠలాచార్య ప్రోత్సాహంతో సత్యనారాయణ ప్రతినాయకుడి పాత్రలకు ప్రాణప్రతిష్ట చేశారు. 'నర్తనశాల'లో దుశ్శాసనుడిగా, 'కురుక్షేత్రం'లో సుయోధనుడిగా, 'సీతా కల్యాణం'లో రావణాసురుడిగా, 'చాణక్య చంద్రగుప్త'లో రాక్షసమంత్రిగా అద్భుతాభినయంతో మెప్పించారు. ప్రతినాయకుడి పాత్రలతో పాటు 'స్వర్ణగౌరి' చిత్రంలో శివుడి పాత్రలో ఆకట్టుకున్నారు. 'మదన కామరాజు కథ'లో ధర్మపాలుడిగా, 'శ్రీకృష్ణార్జున యుద్ధం'లో కర్ణుడిగా, 'దాన వీర శూరకర్ణ'లో భీమునిగా, 'లవకుశ'లో భరతుడిగా మెప్పించారు. విఠలాచార్య రూపొందించిన 'అగ్గిపిడుగు' చిత్రంలో రాజనాల సహచరుడిగా, 'శ్రీకృష్ణపాండవీయం' 'పాండవ వనవాసం' చిత్రాల్లో ఘటోత్కచుడిగా అసమాన నటనతో ఆకట్టుకున్నారు. యస్వీఆర్ తర్వాత ఘటోత్కచుడి పాత్రను రక్తికట్టించింది సత్యనారాయణే అని చెబుతారు. యస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వం వహించిన 'ఘటోత్కచుడు' చిత్రంలో కైకాల టైటిల్ రోల్‌ను పోషించి అలరించారు.

# రోడ్డు ప్రమాదంలో 16 మంది జవాన్ల దుర్మరణం

థంగు ప్రాంతానికి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకొన్నదని ఆర్మీ ఓ ప్రకటనలో పేర్కొన్నది. జవాన్ల మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన సైన్యం, బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించింది. రోడ్డు ప్రమాదంపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీర జవాన్లను కోల్పోవడం బాధాకరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

**ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి**

సిక్కింలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్లు, అధికారులు మృతిచెందడంపై ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జవాన్ల కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతి చెందిన జవాన్ల కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు అవసరమైన వైద్యసేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# రైతు కదిలె.. ఢిల్లీ దద్దరిల్లె

**రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నాలు.. భారీ సంఖ్యలో పాల్గొన్న రైతులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు**



రైతన్న ఉగ్రుడయ్యాడు. తెలంగాణ పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న వివక్షపై భగ్గుమన్నాడు. రైతుల కోసం ధాన్యం కల్లాల నిర్మాణానికి వినియోగించిన ఉపాధి హామీ పథకం నిధులను వెనక్కి ఇవ్వాలంటూ కేంద్రం ఇచ్చిన తాఖీదులపై ఆగ్రహోదగ్రుడయ్యాడు. ఇదేం పద్ధతి? అంటూ నిలదీశాడు. మోదీ సర్కార్ పద్ధతి మార్చుకోవాలని నినదించాడు. ఉపాధి హామీ పథకం నిధులపై కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరారమారావు పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రైతు మహాధర్నాలు విజయవంతమయ్యాయి. అన్ని జిల్లాల కేంద్రాల్లో నిర్వహించిన మహాధర్నాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఢిల్లీ పీఠం దద్దరిల్లేలా నినాదాలు చేశారు. పలుచోట్ల ధాన్యం ఆరుబయట పోసి నిరసన వ్యక్తంచేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, చామకూర మల్లారెడ్డితోపాటు పార్టీ జిల్లా అధ్యక్షులు, పలువురు ఎంపీలు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## వైకుంఠ రథాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్

దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ : దేవరకొండ మున్సిపాలిటీలో రూ.20లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పట్టణంలో దహన సంస్కారాల కోసం వైకుంఠ రథాన్ని కొనుగోలు చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,వైస్ చైర్మన్ రహత్ అలీ,వాడిత్య దేవేందర్,పొన్నబోయిన సైదులు, మహమ్మద్ రైస్,ముడవత్ జయప్రకాష్ నారాయణ, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు,బోడ్డుపల్లి కృష్ణ,అరేకంటి రాములు, బైరెడ్డి కొండలు రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ రాకాసి కరోనా

**ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి**

**నెల్వలపల్లి మాజీ సర్పంచ్, తెలంగాణ ఉద్యమ నాయకుడు గుర్రం జగన్**



చింతపల్లి, వార్త మిర్రర్ డిసెంబర్ 23: ప్రజలంతా ఎవరికి వారే స్వీయ నియంత్రణ పాటించి అప్రమతంగా ఉంటే రాకాసి మహమ్మారి కరోనాను పారద్రోల వచ్చునని చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామ మాజీ సర్పంచ్, తెలంగాణ ఉద్యమ నాయకుడు అన్నారు. రానున్న నెల రోజుల వ్యవధిలో ముఖ్యమైన వేడుకలు జరగనున్నాయని, ఈ నెల 25న క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు, జనవరిలో సంక్రాంతి పండుగ జరగనుంది. ఈ వేడుకల్లో పెద్దఎత్తున జనం ఒకచోట చేరనున్నారు. సంక్రాంతికి విదేశాలు, వివిధ రాష్ట్రాల్లో ఉన్నవారంతా సొంతూళ్లకు రానున్నారు. దీంతో కరోనా విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. అంచనా వేస్తున్నారు. ఈ వేడుకల సమయంలో జనం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. జ్వరంతో ఇబ్బంది పడితే వెంటనే వైద్యులను కలవాలని, సొంత వైద్యం వద్దని చెబుతున్నారు. కొత్త ఒమిక్రాన్ వేరియంట్ విస్తరిస్తున్న నేపథ్యంలో జనంలో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం సైతం ప్రభుత్వంపై ఉంది.

## బిజెపి పార్టీ కార్యాలయంలో సూదగాని హరి శంకర్ గౌడ్ నీ సన్మానించిన బిజెపి నాయకులు



యాదాద్రి వార్త మిర్రర్:తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు యాదాద్రి జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తూ నిత్యం కార్యకర్తలకు అండగా ఉంటూ అనుక్షణం పార్టీ కోసం పనిచేస్తున్న రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ముదిరాజ్ గిరిజన మోర్చా నాయకులు రమేష్ నాయక్ మేకల శ్రీనివాస్ యాదవ్ బిల్వ నాయక్ తండ సర్పంచ్ భాస్కర్ నాయక్ వంగూరి నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న సూదగాని హరిశంకర్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : తుర్కపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి గురు స్వాముల ఆశీర్వచనాలు తీసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజు మేకల శ్రీనివాస్ యాదవ్ మేకల పాండు యాదవ్ గుల్లారి నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అధికారులకు ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజల అవస్థలు అర్థం కావ

- బయో డీజిల్ వ్యర్థ వాయువుతో చిన్నపిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు
- తక్షణమే స్పందించకపోతే అఖిలపక్ష యువజన సంఘాలతో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తాం. !
- బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్: బయో డీజిల్ కంపెనీ నుంచి వెలుబడుతున్న వ్యర్థ వాయువుల గురించి బయో డీజిల్ సిబ్బంది నీ యువజన సంఘాలు అఖిలపక్షం కలవడం జరిగింది 15 రోజులులో కంపెనీ నుండి ఎలాంటి వ్యర్థ వాయువు వెలుబడకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది 20 రోజులు గడుస్తున్న యధాతధంగా వ్యర్థ వాయువు గ్రామ ప్రజలను ఇబ్బందుల గురిచేస్తుందని అన్నారు ఉప్పల లింగస్వామి గ్రామ ప్రజలు అవస్థలు పడి అనారోగ్యానికి గురైతే ఊరుకునేది లేదు అని అన్నారు యువజన సంఘాలు సంస్థాన్ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణకై కలిసి ఉద్యమం చేయాలని గ్రామం నుంచి వ్యర్థ విష గాలులను తరిమివేద్దామని పిలుపునిచ్చారు. బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక కుట్రలకు నిరసనగా మహా ధర్నాలో పాల్గొన్నభువనగిరి బిఆర్ఎస్ నేతలు



యాదాద్రి వార్త మిర్రర్: తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భువనగిరి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు తాజ్పూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు రైకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక నిర్ణయాలకు తెలంగాణ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వీ నరసింహారావు18 వర్ధంతి సందర్భంగా పి.వి ఘాట్ వద్ద నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్: మాజీ ప్రధాని కీ శే పివి నరసింహారావు 18వ వర్ధంతి సందర్భంగా పివి ఘట్ వద్ద నివాళులర్పించి హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ. పీవీ నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి బహుభాష కొవిదుడు ప్రధాని పదవి ద్వారా తెలంగాణ ఖ్యాతిని పెంచిన గొప్ప నాయకుడని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఎన్వి ప్రభాష్ సుధాకర్ శర్మ లింగాలహరి దైవాజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు

## బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు బిజెపిలో చేరిక



యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు కార్యకర్తలు బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కుటుంబ పాలనకు అవినీ ప్రభుత్వానికి ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని రానున్న ఎలక్షన్ లో తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ మాజీ డిజిపి కృష్ణ ప్రసాద్ మాజీ ఎక్సైజ్ కమిషన్ చంద్ర వర్ధన్ సుధాకర్ శర్మ అశోక్ గౌడ్ పోరెడ్డి అర్జున్ రెడ్డి బోసు పల్లి ప్రతాప్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి వీరస్వామి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సగర క్రికెట్ టోర్నమెంట్ కు ముగింపు కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి మల్లారెడ్డి కి ఆహ్వానం



యాదాద్రి వార్త మిర్రర్: తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో సగర క్రికెట్ టోర్నమెంట్ కు ముగింపు కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ని మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి మద్ది రాజశేఖర్ రెడ్డి ని ఆహ్వానించిన యువజన సంఘం అధ్యక్షులు పెద్ద బుద్ధి సతీష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరెక్క సత్యం సగర సంఘంసభ్యులు ఆహ్వానం పలికారు




## నిరుద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

**బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి**

యాదాద్రి వార్త మిర్రర్: పోలీస్ రిక్రూట్మెంట్ లో రాష్ట్ర సర్కార్ కుట్రకు పాల్పడుతూ, నిరుద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీస్తున్నదని బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి ఆరోపించారు ఎస్సై కానిస్టేబుల్ ఈవెంట్స్ లో కఠినంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా లాంగ్ జంప్ 3.8 మీటర్ల నుండి నాలుగు మీటర్లకు షాట్ పుట్ 5.6 మీటర్ల నుండి 6 మీటర్లకు పెంచారని, దీనితో వేలాది అభ్యర్థులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఆర్మీ సెలక్షన్లో కూడా లాంగ్ జంప్ నాలుగు మీటర్లు లేదని, తెలంగాణ రాష్ట్రంలోనే ఇలా చేస్తున్నారని విమర్శించారు. ఆరు మీటర్లు లైన్ మీద పడినప్పటికీ క్వాలిఫై చేయడం లేదని అభ్యర్థులు ఆవేదనతో చెప్తున్నారని పేర్కొన్నారు. 15 రోజులుగా అభ్యర్థులు పోరాడుతున్న ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. అభ్యర్థులు ఎత్తుని మాన్యువల్ గా కొలవాలని డిమాండ్ చేశారు. ఈసారి పురుషులకి 1600 మీటర్లు అమ్మాయిలకి 800 మీటర్లు పెట్టారని, కానీ గ్రామీణ ప్రాంతంలో కనీసం కోచింగ్ ఇచ్చే ప్రయత్నం కూడా చేయలేదన్నానీ పేర్కొన్నారు.

## దళిత బంధు లబ్ధిదారుల పనితీరుపై అధికారుల సమీక్ష



యాదాద్రి వార్త మిర్రర్: తాజ్పూర్ గ్రామంలో దళిత బంధు లబ్ధిదారుల పనితీరును అధికారులు వివరాల అడిగి తెలుసుకున్నారు బర్ల యూనిట్ తీసుకున్న వారికి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్ దళిత బంధు లబ్ధిదారుల బర్లను పరీక్షించారు అలాగే ట్రాక్టర్ ఆటోలు సక్రమంగా నడుస్తున్నాయా లాభాలు పొందుతున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు అధికారులతో పాటు తాజ్పూర్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ దళిత బంధు లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నాలో పాల్గొన్న

**మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



యాదాద్రి వార్త మిర్రర్: భువనగిరి పట్టణ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జిల్లా బిఆర్ఎస్ జిల్లా నాయకులు జిల్లా ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 23.: తలకొండపల్లి మండలం గట్టుఇప్పల పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న బీ. ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎస్ డి హాబీబ్ కుటుంబ సభ్యులను పరామర్శించి 3,000 (మూడు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేసిన సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ మరియు అదే గ్రామానికి చెందిన కమ్మరి పండరాచరి సతీమణి మృతి చెందింది వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయమ్మ వెంకటయ్య మండల బీ. ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ లు హైమవతి రమేష్ విజయ కుమార్ రెడ్డి ఎంపీటీసీ అంబాజీ నాయకులు మండల కృష్ణయ్య ఢిల్లీ కృష్ణయ్య రాజేందర్ శరత్ చంద్ర శర్మ రేణురెడ్డి రాజు జీవరత్నం మచెందర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 12వ వర్ధంతి విష్ణు నిలయ సుధాకర్ శెట్టి నారాయణ గురు స్వామి



దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ : దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం నాడు స్వర్గీయ విష్ణు నిలయ సుధాకర్ శెట్టి నారాయణ గురు స్వామి 12వ వర్ధంతి సందర్భంగా గురు స్వామి విగ్రహ ప్రతిరూపానికి దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు అందరూ భక్తి ప్రవర్తనతో పూలమాలలు వేసి ఆయన ఆశీస్సులు పొందినారు.ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి,గురు స్వామి పేండ్కర్ నాగేశ్వరరావు గురుస్వామి, జల్ల భాస్కర్ గురుస్వామి, గంప ఫని,నారాయణదాసు చండీశ్వర్,పులికంటి గణేష్, చిలక రాజు శ్రీను కర్నాటి సురేష్ తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు..

## 78 మందికి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్





వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 23: నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ గ్రామంలో ఏ వి ఆర్ గార్డెన్లో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 78 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులకు తోడబుట్టిన అన్నలా ఉంటూ లక్ష 116 రూపాలను ఆడపిల్లకు కట్నంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అందించడం జరుగుతుంది అని అలాగే గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను మరియు అభివృద్ధి పరిచే ఎన్నో పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమందికి అవసరమయ్యే పథకాలను మనకు అందిస్తున్న మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



కొండమల్లేపల్లి డిసెంబర్ 23 వార్త మిర్రర్: ఈనెల 29 30 31 తేదీలలో ఖమ్మంలో జరుగు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు.శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆనంద్ మాట్లాడుతూ హిందూ ఇళ్ల స్థలాలు కొరకు అనేక పోరాటాలు నిర్వహించి ప్రభుత్వం భూములు పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి చరిత్ర ఉందని తెలిపారు.ఖమ్మంలో జరుగు మహాసభలో భవిష్యత్తు లో భూమి కూలి ఇండ్లు ఇళ్ల స్థలాలు సాగు భూముల సమస్యలపై చర్చించి నూతన పోరాటాలు రూపొందించి భవిష్యత్తులో మరింత ఉద్యమాలకు ఈ మహాసభ దోహదపడుతుందని వారు తెలిపారు. ఈ నెల29న ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభకు ప్రజలు తరలి రావాలని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాములు ఇళ్ల స్థలాల సాధన కమిటీ సభ్యులు పర్వతం ఆంజనేయులు శివ కోటమ్మ సుజాత సైదమ్మ శైలజ తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వి.టి ని సత్కరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖ బ్యాంకు ఉద్యోగులు



దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి జాతీయ అవార్డు రావడాని పురస్కరించుకొనీ అధ్యక్షుడు ఎన్.వి.టి ని ఘనంగా శాలువాతో సత్కరించి,మెమొంటో అందజేశారు.. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్.వి.టి ఒకవైపు బ్యాంకు ఉద్యోగం చేస్తూ,మరొకవైపు యూనియన్ పరంగా బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకుంటూ, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ క్రీడాకారులను, కళాకారులను ప్రోత్సహిస్తూన్నారు..ముఖ్యంగా కరోనా టైంలో చేసిన సేవలు అద్భుతం అని, అలాంటి మా అన్న ఎన్.వి.టి కి జాతీయ అవార్డు రావడం మా బ్యాంకు ఉద్యోగులందరికీ చాలా సంతోషకరంగా ఉందని, అలాగే అంతర్జాతీయ స్థాయిలో అవార్డు రావాలని కోరారు..అధ్యక్షుడు ఎన్.వి.టి మాట్లాడుతూ ఈ అవార్డుతో మా అసోసియేషన్ కి ఇంకా ఎంతో బాధ్యత పెరిగిందని, తప్పనిసరిగా సమాజ సేవలో, క్రీడలలో ,కళాకారులకు ఎప్పుడూ మా వంతు సహాయం ఉంటుందని, నాతోటి బ్యాంకు ఉద్యోగులు గౌరవంతో నన్ను సత్కరించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ షేక్ బాజీత్, లోకల్ సెక్రెటరీ గోపాలకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్రాం, ప్రశాంత్, సర్వీస్ మేనేజర్ పాండు, శ్రీధర్, శ్రీను, పవన్, వెంకన్న ,శివ ,సీనయ్య, కలమ్మ, వెంకట్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు....

## మాజీ ప్రధాని పీవి నరసింహ రావు వర్ధంతి



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 23: కోరుట్ల పట్టణములో కాంగ్రెస్ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు మరియు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనలతో కాంగ్రెస్ అధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు,అపర చాణక్యుడు ,ఆర్థిక సంస్కరణలకి బీజం వేసినా మహనీయుడు భారత ప్రధానిగా చరిత్రకెక్కిన ఏకైన తెలుగు వ్యక్తి గా పీవీ నరసింహారావు కీర్తి ప్రతిష్టలను సొంతం చేసుకున్నారని, ఈయన పలు మంత్రిత్వ శాఖలను నిర్వహించి తనదైన ప్రత్యేక ముద్ర సొంతం చేసుకున్నారని, ఆయన ప్రధాన మంత్రిగా దేశ ఆర్థికాభివృద్ధి ,సామాజిక అభివృద్ధి కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పించడం జరిగింది... ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ అద్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ తిరుమల గంగాధర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మ్యాకల నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ,చిలివెరి విజయ్,శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## రాచకొండ ప్రాంత రైతులకు న్యాయం చేయండి..

**సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్:రాచకొండ ప్రాంతంలో పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులందరికీ పట్టాలిచ్చి ఎలాంటి షరతులు లేకుండా న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడారు గత ప్రభుత్వాల ఆయాంలో ఇచ్చిన సీలింగ్ చెట్టు పట్టాలు రాచకొండ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న రైతులందరికీ కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని.ఫారెస్ట్ అధికారులు రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు అలాగే ధరణి పోటల్లో భూ సమస్యలను పరిష్కారం చూపకుండా అధికారులు రైతులను నెలలకొద్ది ఆఫీసుల చుట్టూ తిప్పడం సరైనది కాదని విమర్శించారు.తక్షణమే ధరణి లోపాలను సరిచేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చి దరఖాస్తు చేసుకున్న ప్రతి దళిత కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలన్నారు.అలాగే 26న సిపిఐ పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అన్ని గ్రామాలలో ఎర్రజెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్దె శ్రీనివాస్,సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ,పొట్ట శంకరయ్య,సూర్వి నరసింహ, కందుల లింగమ్మ,వీరమల్ల యాదయ్య,పొట్ట సత్యం, కురుమిద్దె కళమ్మ,పల్లె మల్లారెడ్డి,ముత్యాలు, ముత్యాల అంజయ్య,పందుల యాదగిరి,కప్పల నరసింహ, ఇరుగుదిండ్ల ఇద్దయ్య, బద్ధుల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు



## ప్రయాణికుల కోసం బెంచీలు ఏర్పాటు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 23:నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాఘయిపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రయాణికులకు సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది ఎన్నో రకాల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని గ్రామస్థులు మీసేవ మరువలేము అని కొనిఆడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, భీముడు, గౌస్, నర్సింహా, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## రైతు సోదరులందకీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పండాల రాజశేఖర్ గౌడ్



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పండాల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పుష్కలంగా జల సంపద కన్నీటిచారలు తప్ప సాగునీటి జాడ ఎరగనోళ్ళం చుట్టూ జీవ నదులున్నా చుక్కనీరు కాననోళ్ళం పెద్దపెద్ద ఆనకట్టలు కట్టినా తలదాచుకోవడానికి గూడు లేనోళ్ళం ప్రపంచమంతా పరుచుకున్న సాగుయోగ్యమైన భూమి ఉండి పుష్కలమైన జలసంపద ఉండి కరువుకు అల్లాడినోళ్ళం కళ్ళ ముందే నీరు తరలిపోతుంటే కన్నీరు పెట్టుకున్నోళ్ళం ప్రాంతేతరుడి,ప్రాంతంవాడి కబందహస్తాల్లో కాలిపోయినోళ్ళం వలసదొంగ ఇంటిదొంగ దోపిడికి బలైనోళ్ళం అరవైఏళ్ళ తెలంగాణ గోసను తీర్చడానికి ఆ దేవుడు కేసీఆర్ రూపంలో దూతగా పంపినట్టున్నాడు.కేసిఆర్ నిజంగా మాకు ఆపదమొక్కులవాడే ఇన్ని నీళ్ళను ఏనాడైనా చూశామా జలకళతో కళకళలాడుతాయని రైతు కళ్ళల్లో సంతోషం చూపించి వీటన్నింటిని నిజం చేసిన దేవుడు కేసీఆర్ అని ఊళ్ళన్ని నిత్యం ఉగాదిని చూస్తున్నాయి. అని అన్నారు

# జిల్లాగిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలోని ఏవో నిర్లక్ష్యమా? గిరిజన విద్యార్థుల శాపమా?

### గిరిజన విద్యార్థులకు అందని నాణ్యమైన భోజనం ఏస్ ఎఫ్ ఐ అందోళన




దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ అధ్యయనం యాత్రలో భాగంగా దేవరకొండ మండలం లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.అనంతరం %వాఖీ×%జిల్లా అధ్యక్షా కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అధిక నిధులు కేటాయించి గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని చూస్తుంటే కలెక్టర్ కార్యాలయం లో ఏవో గత నాలుగు నెలలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలకు గిరిజన వసతి గృహాలకు వచ్చే బడ్జెట్ విడుదల చేయకుండా గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెను ప్రకారం భోజనం అందడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.కమిషనర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ వారి నుంచి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు డైట్ చార్జీలు నిమిత్తం బడ్జెట్ విడుదల చేస్తే, ఇందులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా కూడా గత ఐదు నెలల క్రితమే డైట్ బడ్జెట్ రిలీజ్ చేసినప్పటికీ,నేటి వరకు పంపిణీకి నోచుకోలేదు..వసతి గృహ సంక్షేమ అధికారులు బడ్జెట్ పంపిణీకి, ఏవో కి పర్సంటేజ్ ఇస్తేనే రిలీజ్ చేస్తానని బడ్జెట్ ని ఇప్పటివరకు డిస్ట్రిబ్యూషన్ చేయలేదు. అందువలన ఆర్థిక నిర్వహణ వ్యయం పెరిగి హాస్టల్ల నిర్వహణ నల్గొండ జిల్లాలో సజావుగా సాగడం లేదు... తక్షణమే డైట్ బడ్జెట్ రిలీజ్ చేయవలసిందిగా ఎస్ఎఫ్ఐ జిల్లా పక్షాన డిటిడిఓ నల్లగొండ గారిని కోరుతున్నాము. లేనిచో ఇట్టి అంశాన్ని రాష్ట్రస్థాయి కమిషనర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ వారి పరిధిలోకి తీసుకెళ్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏవో తనకు పర్సెంటేజు ఇవ్వడం లేదని పేద గిరిజన విద్యార్థుల పట్ల ఏవోగారు దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న రీతిలో వ్యవహరిస్తూన్నారని అన్నారు.ఇప్పటి కే అతని పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నా నల్లగొండ జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ నల్లగొండ జిల్లా అభివృద్ధి అధికారి డీటిడబ్లుఓ స్పందించి పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

# రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై
# కేంద్ర ప్రభుత్వం రాద్ధాంతం తగదు


- తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలతో వ్యవసాయ రంగంలో గణనీయమైన ప్రగతి
- రైతులకు అత్యంత ఉపయుక్తంగా ఉన్న వ్యవసాయ కల్లాల నిర్మాణం కి ఖర్చయిన 151 కోట్లను తిరిగి కేంద్రం చెల్లించాలి
- దేశంలో ఎక్కడా లేని విధంగా అన్నదాతల కోసం కల్లాలు నిర్మిస్తే .. కళ్ళలో నిప్పులు పోసుకుంటున్న మోడీ సర్కారు
- రైతు బంధు,రైతు బీమా, 24 గంటల వ్యవసాయ ఉచిత విద్యుత్ సరఫరా వంటి అనేక చారిత్రాత్మక పథకాలు
- తెలంగాణ రైతుల ప్రగతిని ఓర్వలేకనే కేంద్రం కక్ష
- రైతు కన్వీనర్ జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్.

ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 23: ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నందున ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. శుక్రవారం రైతు కన్వీనర్ జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ రైతులకు అత్యంత ఉపయుక్తంగా ఉన్న వ్యవసాయ కల్లాల నిర్మాణాని కి ఖర్చయిన 151 కోట్లను కేంద్రం తిరిగి చెల్లించాలని, రైతులకు అనేక విధాలుగా ఉపయోగపడే ఈ కల్లాల నిర్మాణాన్ని కావాలనే కేంద్ర ప్రభుత్వం రాద్ధాంతం చేస్తుందని వారు విమర్శించారు. ఇంత మంచి కార్యక్రమం కోసం రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేసిన సహాయాన్ని ఉపాధి హామీ నిధుల మళ్లింపు అంటూ దుష్ప్రచారం చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ కార్యక్రమాలకు అనుసంధానం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పదుల సార్లు విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు ప్రభుత్వం తరఫున పలుమార్లు కేంద్రానికి లేఖలు సైతం రాశామన్నారు. పార్టీ తరఫున కూడా తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించామని ఆయన చెప్పారు. వ్యవసాయ అనుబంధ పనులను ఉపాధి హామీకి అనుసంధానం చేయడం పక్కనపెట్టి మొత్తం పథకాన్ని నీరు కార్చేలా అనేక షరతులు, కోతలను కేంద్ర ప్రభుత్వం కొత్తగా చేర్చిందన్నారు. గ్రామాలలో కొవిడ్ కష్టకాలం తర్వాత ఉపాది అవకాశాలు తగ్గాయని, గ్రామీణ అర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుంటున్నా, కేంద్రం మాత్రం ఉపాధి హామీకి నిధులు తగ్గిస్తూ వస్తున్నదని విమర్శించారు. మరోపైపు పెరిగిన ఎరువులు, పెట్రోల్ ధరలు, ఇతర ఖర్చుల పెరుగుదల వలన వ్యసాయరంగం పంట పెట్టుబడులు పెరుతున్నాయని, కనీసం ఇప్పుడైన రైతులను అదుకునేందుకు వ్యవసాయంతో ఉపాధి హామీని అనసంధానం చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో రైతులు కట్టుకున్న వ్యవసాయ కల్లాలతో కలుగుతున్న ప్రయోజనాలను పట్టించుకోకుండా తెలంగాణపై గుడ్డి వ్యతిరేకతతో ఆ నిధులను వెనక్కి ఇవ్వాలని మోడీ ప్రభుత్వం

మొండిపట్టు పట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అన్నదాతకోసం కల్లాలు నిర్మిస్తే మోడీ సర్కారు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నదని విమర్శించారు. తీర ప్రాంతాల్లోని రాష్ట్రాలలో చేపలు



ఎండబెట్టుకునేందుకు ఇదే తరహా సిమెంట్ కల్లాలను ఉపాధి హామీ పథకంలో భాగంగా అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించిన విషయాన్ని కేంద్రానికి గుర్తు చేసినా పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతులంటేనే కేంద్రానికి గిట్టడం లేదన్నారు.వ్యవసాయ రంగంలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ రాష్టం అని ఆయన అన్నారు.స్వతంత్ర భారతదేశ చరిత్రలో రైతులకి నేరుగా డబ్బులు అందించే రైతు బంధు కార్యక్రమం అని ఆయన అన్నారు.రైతు బంధు,రైతు బీమా, 24 గంటల వ్యవసాయ ఉచిత విద్యుత్ సరఫరా వంటి అనేక చారిత్రాత్మక పథకాలు అని ఆయన తెలిపారు.750 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలో నిర్మించాలనుకున్న 79000 వ్యవసాయ కల్లాల నిర్మాణాలను మోడీ ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మంచాల మండలం ఎంపీపీ మాజీ జెడ్పిటిసి యాచారం మండలం అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ ,మంచాల్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, అత్తుల్లాపూర్మెట్ అధ్యక్షులు కిషన్ గౌడ్ , ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు చిలకల బుగ్గ రాములు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు అల్వాల్ వెంకటరెడ్డి, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు జంగయ్య, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి,వివిధ మండలాల జడ్పిటిసిలు, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు, కౌన్సిలర్స్, ఎంపిటిసిలు, ముజకీర్, జెర్కొని రాజు ,సోషల్ మీడియా నాయకులు, బిఆర్ఎస్వి నాయకులు, యువజన సంఘం నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మున్సిపాలిటీ వార్డు అధ్యక్షులు, బంటి యూత్ సభ్యులు, తదితరులు ధర్నా లో పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ తీసివేయాలన్ని నిరాహార దీక్ష బి ఆర్ ఎస్ పార్టీ నేతలు

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 23: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ పాలకవర్గం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నిరాహార దీక్ష (బి ఆర్ ఎస్) పార్టీ ఆమనగల్లు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలోఈ రోజు నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది ఈ డంపింగ్ యార్డ్ వల్ల గుట్టంగుట్ట (బిసి కాలనీ)వాసులు దాని నుండి వెలువడే దుర్వాసన మరియు పొగ ద్వారా తీవ్ర అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరమని బి ఆర్ ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా" నేనావత్ పత్య నాయక్ వాపోయారు ఈ డంపింగ్ యార్డ్ ను వెంటనే తీసివేసి అమనగల్లు మున్సిపాలిటీ కి దూరంగా నిర్మిచాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్ రెడ్డి,కడ్తాల జడ్పీటీసీ దశరథ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, తలకొండ పల్లి మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్, అమనగల్లు వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, అమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలపురం శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, అమనగల్లు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోనుగోటి అర్జున్ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు అప్పం శ్రీను, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తల్లోజు రామకృష్ణ, ఏ%శీ%గలి రఘు,ఎంగిలి బాలకృష్ణ, గుత్తి బాలస్వామి, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, మల్లేష్ నాయక్, వస్పుల సాయిలు, వంకేశ్వరం భీమయ్య, ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురమల్ల సుభాష్, చెన్నారం రమేష్ నాయక్, మున్సిపాలిటీ టిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు దేరంగుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు పూసల భాస్కర్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఏనుమల్ల రమేష్, బిఆర్ఎస్ అమనగల్లు మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, ఎస్టి సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లంద%శీ% యాదయ్య ,ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంతుక అల్లజి, జంతుక కిరణ్ ,కొమ్ము ప్రసాద్, యాదగిరి,రంజిత్, జంతుక పర్వతలు,జంగయ్య, గిరి,అరుణ్, శ్రీను,మద్దురి ఆనంద్, లాలయ్య,శ్రీను నాయక్, ధార యాదయ్య, పురుషోత్త%శీ%, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కైకాల సత్యనారాయణ మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటు



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్: తెల్లవారుజామున కైకాల సత్యనారాయణ వారి నివాసంలో పరమపదించారని తెలిసి ఫిలింనగర్ లోని వారి స్వగృహంలో వారి పార్థివదేహానికి పూ లమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను మేయర్ గా జిహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు నా గెలుపుకు ఎంతగానో కృషి చేసి నాతో పాటు ఎన్నికల ప్రచారం చేసాడు. దాదాపు 700కి పైగా సినిమాల్లో నటించి మెప్పించారు కైకాల.. 1996లో రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీ తరపున మచిలీపట్నం నుండి పోటీ చేసి లోక్ సభకు ఎన్నికయ్యారు. 60 సంవత్సరాల సినీ జీవితంలో హీరోగా స్టార్ట్ చేసి విలన్ గా క్యారెక్టర్ ఆర్టిస్టుగా కమెడియన్ గా రకరకాల పాత్రల్లో మెప్పించారు అని అన్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు

## ప్రభుత్వ మొండివైఖరి వీడి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: నూనె రామస్వామి




దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ : సివిల్ సప్లైహమాలి కార్మికుల పదవరోజుసమ్మెలో పాల్గొని మాట్లాడుతున్న ఏఐటియుసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి గత పది రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి అమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గతంలో చేసుకున్న ఒప్పంద రేటను అమలు చేసి జీవో విడుదల చేయాలని రెండు సంవత్సరాలకు ఆనవాయితీగా రేట్లు పెంచే కార్యక్రమం ఉంటుందని ఈ దప ప్రభుత్వ మొండివైఖరికి పోయి కార్మికులను ఇబ్బందుల గురిచేస్తుందని అదేవిధంగా ప్రజలకు కూడా ఇబ్బందికరంగా మారుతుందని ఈ సమ్మెను ప్రభుత్వం ముందుకు వచ్చి వారి సమస్యలు పరిష్కరించాలని అలాగే వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అదేవిధంగా ఇళ్లస్థలాలు లేని వారికి ఇళ్లస్థలాలు ఉద్యోగ భద్రత కల్పించి కార్మికులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని కార్మికులపై దాడులు ఆపాలని అదేవిధంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తున్న ధరలు అదుపులో పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కోశాధికారి జూలూరి వెంకట్రాములు, అమాలి సంఘం మేస్త్రీ బూసరాజు అంజి బూసరాజు మహేష్ బొడ్డు శ్రీను గెలమని శ్రీను శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98వ వారోత్సవాలను జయప్రదం చేయండి

**జూలూరి వెంకట్రాములు సిపిఐ పట్టణ కార్యదర్శి**



దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో జరిగిన దేవరకొండ పట్టణ శాఖ కార్యదర్శుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు మాట్లాడుతూ......సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు, త్యాగాలతో ఏర్పడినది భారత కమ్యూనిస్టు పార్టీ అని దున్నేవాడిదే భూమి అనే నినాదంతో దేశవ్యాప్తంగా భూ పోరాటలు నిర్వహించి వేలాది ఎకరాలు భూ పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకె దక్కిందన్నారు.తాడిత,పీడిత ప్రజల పక్షాన రైతులు కార్మికుల పక్షాన నిలబడి ఎన్నో సమరశీల పోరాటాలు చేస్తూ అనేక త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వాలు ఇచ్చినటువంటి హామీల అమలు కోసం పోరాటాలు నిర్వహించాలని అదేవిధంగా ప్రజా సమస్యలే అజెండాగా భారత కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగుతుందని రాబోయే రోజులలో కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా సమస్యలే ఎజెండాగా ముందుకు సాగుతుందని అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 26న పట్టణంలో ని అన్ని శాఖల్లో పార్టీ జెండాలు తోరణాలతో అలంకరించి పార్టీ జెండాను ఎగురవేయాలని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు పగిల్లా బుచ్చయ్య, నీలా వెంకటయ్య, వలమల్ల ఆంజనేయులు, లింగంపల్లి వెంకటయ్య, పి శివ, తదితరులు హాజరయ్యారు..

## నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన: సబితా



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్: మహేశ్వరం నియోజకవర్గం కొత్తూర్ లో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన విద్యాశాఖ మంత్రి .సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు




## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి: కార్పొరేటర్

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్: ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో గల సాయి గణేష్ నగర్ లో ఆదరణ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రైతు మహా ధర్నా



మిర్యాలగూడ వార్త మిత్రం: భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఆదేశాల మేరకు రాష్ట్రంలో నీ ఉపాధి హామీ పనులపైన కేంద్ర బిజెపి అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా శనివారం నలగొండ పట్టణంలోని గడియారం సెంటర్లో రైతు మహా ధర్నా కార్యక్రమం నిర్ణయించడం జరిగింది. నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోజరిగిన మహాధర్నాలో పాల్గొన్నషీప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రవీంద్ర కుమార్ నాయక్,

నల్లగొండ జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసీ, కోటిరెడ్డి,నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు భగత్, ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, జడ్పిటిసిలు,ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ చైర్మన్ లు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రైతుల ఉజ్వల భవిష్యత్తు కోసం కెసిఆర్ పాలన దేశానికి అవశ్యం




రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్:జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని టిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రైతు లేనిదే ఈరోజు మనిషి జీవనం లేదు రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదు.. ఈరోజు దేశమంతా ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటుంది అంటే అది రైతు వల్లే. అలాంటి రైతు ఆరగాలం కష్టపడినా, శ్రమ అంతా చేతికి దక్కుతుందనే నమ్మకం లేదు. అయినా సరే రైతులు మాత్రం అటు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం సాగిస్తున్నారు.ఓవైపు అతివృష్టి, మరోవైపు అనావృష్టి అనునిత్యం వెంటాడుతూనే ఉన్నాయి. అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి తెస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు గ్రహించి మన ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలోని ఎక్కడ అమలు చేయని అనేక రైతు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో ఇప్పటికే పకడ్బంధీగా అమలు చేస్తూ రైతుల ప్రశంసలు అందుకుంటున్న రైతుబంధు తరహా సంక్షేమ పథకాలు కేసీఆర్ నేతృత్వంలో ఏర్పాటైన బిఅర్ఎస్ కూటమి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా దేశ వ్యాప్తంగా అమలయ్యే అవకాశం ఉంది.దేశంలో 70 వేల టి ఎం సి ల నదీ జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోలేని దౌర్భాగ్య స్థితికి కారకులెవ్వరు ? రిజర్వ్ బ్యాంకు దగ్గర కొన్ని లక్షల కోట్లు ప్రజలకు ఉపయోగపడకుండా మూలనపడి ఉన్న విషయం గురించి దేశంలో గ్రీన్ కవర్ పెంచడానికి ఉపయోగపడాల్సిన సుమారు లక్ష కోట్ల నిధులు ఢిల్లీలోని ఒక బ్యాంకులో ఎందుకు పడి ఉండాలి ? అని కేసీఆర్ ప్రశ్నిస్తున్న తీరు రేపు దేశంలో ఒక సంచలనంగా మారే అవకాశం వుంది. తమ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో ఆందోళనలు చేపడుతున్న రైతులకు దేశ వ్యాప్తంగా రైతు బంధు పథకం అమలైతే రైతులకు కొండంత దైర్యం కలుగుతుంది .తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు ఎనిమిది ఎల్ల కాలంలోనే తెలంగాణ రాష్ట్రం దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచాయి. యావత్ దేశానికి దిక్సూచిగా ఉన్నాయన్నారు.ఒక సంకల్ప బలంతో తెలంగాణ రాష్ట్రంలో అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బిఅర్ఎస్ సక్సెస్ అయితే ఇంకా ఎన్నో అంశాల్లో దేశ ప్రజలకు మేలు జరగనున్నది అని పాండురంగా రెడ్డి దీమా వ్యక్తం చేసారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 23: నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని గానుగట్టు తండాలో శుక్రవారం కేతావత్ రూప్లి అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ సభ్యుల ద్వారా మృతి రాలి కుటుంబానికి 5000 రూపాయలను అందజేశారు.మృతురాలి కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తరుణ్ స్వామి రమేష్ బక్క నాయక్ లోక్య నర్య ఖీమ్యా రాజు కిషన్ రవి పాల్గొన్నారు

## దిగ్విజయ్ సింగ్ నుకలసిన శివ కుమార్



తుర్కయాంజల్, వార్త మిర్రర్:కాంగ్రెస్ హైకమాండ్ దూత దిగ్విజయ్ సింగ్ ను గాంధీ భవన్ లో శుక్రవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తకుర్మ శివ కుమార్ మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత అంశాలపై దిగ్విజయ్ సింగ్ కు వివరించినట్లు శివకుమార్ పేర్కొన్నారు.

## మండల పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక





చౌటుప్పల్,వార్త మిర్రర్: చౌటుప్పల్ మండల పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. మండల పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. చౌటుప్పల్ మండల కమిటీ అధ్యక్షునిగా పిల్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా బండమీది వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఆనగంటి లింగస్వామి, గంగాపురం రమేష్ గౌడ్, ఎండి సలీం, కార్యదర్శిగా కత్తుల నరసింహ, కోశాధికారిగా మందోరి మహేష్, ఉప కోశాధికారులుగా ఊదరి స్వామి, కొమ్ము పరమేష్, గౌరవ సలహాదారులుగా మాందోరి రాములు, ఎర్ర శంకరయ్య, బండమీది ఎల్లయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిల్ల మల్లేష్, బండమీది వెంకటేశంలు మాట్లాడుతూ పెయింటింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# జిల్లేడు గూడ లో పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి: సబితా ఇంద్రారెడ్డి

- మొదటి విడతలో 9 వేల పాఠశాలల్లో 1200 పాఠశాలలు జనవరిలో పూర్తి
- ఫారూఖ్ నగర్ మండలంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ
- ప్రతి ఏటా ఎకరాకు 10 వేలు రైతు బంధు ఇస్తూ 9 ఏళ్ల కాలంలో 65 వేల కోట్లు రైతులకు నేరుగా వారి ఖాతాలోకి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్: షాద్ నగర్ నియోజకవర్గము చౌదరి గూడ మండలం జిల్లేడు గూడ లో పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో కలిసి ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక గొప్ప విజన్ మంచి మనసు ఉన్న గొప్ప నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.ఎవరు ఆడగకున్న వాగ్దానం చేయకున్న రైతులకు పెట్టుబడి సహాయంగా ప్రతి ఏటా ఎకరాకు 10 వేలు రైతు బంధు ఇస్తూ 9 ఏళ్ల కాలంలో 65 వేల కోట్లు రైతులకు నేరుగా వారి ఖాతాలో వేయటం జరిగిందన్నారు.అదేవిధంగా గుంట భూమి ఉన్న రైతు చనిపోయిన కూడా భీమా కింద 5 లక్షలు అందిస్తున్నట్లు ఇందుకుగాను ప్రతి ఏటా 1400 కోట్లు ప్రీమియం రైతుల తరుపున ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.కాళేశ్వరం లాగే పాలమూరు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేయటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు కల్లాల కోసం ప్లాట్ ఫారం లు నిర్మించుకుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కళ్ళు మండి కడుపు మండి 151 కోట్లు కట్టాలని నోటీసులు ఇస్తున్నారని అదే వేరే రాష్ట్రాల్లో చేపలు అర బెట్టటానికి కడుతుంటే ఉపాధిహామీ నుండి నిధులు ఇస్తున్నారన్నారు.కేంద్రం తెలంగాణ రైతాంగం పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తుందన్నారు యావత్ రైతాంగం గ్రహించి బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మన బడి అనే ప్రతిష్టాత్మక కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మార్చటానికి కృషి చేస్తున్నారన్నారు.మొదటి విడతలో 9 వేల పాఠశాలల్లో 1200 పాఠశాలలు జనవరిలో పూర్తి అయి విద్యార్థులకు అందుబాటులో తేవటం జరుగుతుందన్నారు.మార్చి వరకు మొదటి విడతలో 9 వేలు పూర్తి చేయటానికి ఆదేశాలు ఇచ్చాం అన్నారు.ముఖ్యమంత్రి



కేసీఆర్ కేజీ టూ పీజీ ఉచిత విద్యలో భాగంగా ఒక వెయ్యి పై చిలుకు గురుకులాలు స్థాపించి ఒక్కో విద్యార్థి మీద లక్ష 25 వేలు వెచ్చిస్తున్నట్లు,విద్యపై పై పెట్టె నిధులు ఖర్చు లాగా కాకుండా భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా భావిస్తున్నాం అని మంత్రి అన్నారు.ఇందులో1150 వరకు జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసామన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా బాల్య వివాహాలకు అడ్డుకట్ట: సబిత



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్:మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లో 87 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం నిరుపేద కుటుంబాల్లో వెలుగును నింపాయని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం జరిగిందని 18 సంవత్సరాలు నిండిన మహిళకే పెళ్లి చేస్తే ఈ పథకం వర్తిస్తుందని తల్లిదండ్రులు నిర్ణయించుకొని ఆడపిల్లకు 18 సంవత్సరాల నిండిన తర్వాతనే పెళ్లి చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల తాసిల్దార్ జనార్దన్ రావు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ మరియు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు మరియు పెద్ద బాబి ఆనందరెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బారాస అధ్యక్షులు రామిడి రామిరెడ్డి అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీ గుర్రం గుట్ట (బిసి కాలనీ) బచావో డంపింగ్ యార్డ్ హటావో




అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 23: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ పాలకవర్గం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నిరాహార దీక్ష బి ఆర్ ఎస్ (బి ఆర్ ఎస్) పార్టీ ఆమనగల్లు మున్సిపల్ అధ్యక్షుడు డా" నేనావత్ పత్య నాయక్ ఆధ్వర్యంలోఈ రోజు నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వారికి వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు సంఘీభావం తెలియ చేయడం జరిగింది ఈ డంపింగ్ యార్డ్ వల్ల గుఱ్ఱంగుట్ట (బిసి కాలనీ)వాసులు దాని నుండి వెలువడే దుర్వాసన మరియు పొగ ద్వారా తీవ్ర అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరమని బి ఆర్ ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా" నేనావత్ పత్య నాయక్ వాపోయారు ఈ డంపింగ్ యార్డ్ ను వెంటనే తీసివేసి అమనగల్లు మున్సిపాలిటీ కి దూరంగా నిర్మిచాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్ రెడ్డి,అమనగల్లు జడ్పిటిసి అనురాధ పత్య నాయక్ ,కడ్తాల జడ్పీటీసీ దశరథ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, తలకొండ పల్లి మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్, అమనగల్లు వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, అమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలపురం శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్,పోలేపల్లి ఎంపీటీసీ ధోనాధుల కుమార్, అమనగల్లు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోనుగోటి అర్జున్ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు అప్పం శ్రీను, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తల్లోజు రామకృష్ణ, ఏ%శీ%గలి రఘు,ఎంగిలి బాలకృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, మల్లేష్ నాయక్, వస్పుల సాయిలు, వంకేశ్వరం భీమయ్య, ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురమల్ల సుభాష్, చెన్నారం రమేష్ నాయక్, మున్సిపాలిటీ టిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు దేరంగుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు పూసల భాస్కర్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఏనుమళ్ల రమేష్, బిఆర్ఎస్ అమనగల్లు మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, ఎస్టి సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లండ%శీ% యాదయ్య ,ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంతుక అల్లజి, జంతుక కిరణ్ ,కొమ్ము ప్రసాద్, యాదగిరి,రంజిత్, జంతుక పర్వతలు,జంగయ్య, గిరి,అరుణ్, శ్రీను,మద్దురి ఆనంద్, లాలయ్య,శ్రీను నాయక్, ధార యాదయ్య, పురుషోత్త%శీ%, శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## క్రిస్మస్ కేక్ ను కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ నున్సావత్ పార్వతి చందు నాయక్

చందంపేట డిసెంబర్ 23 వార్త మిర్రర్ : చందంపేట మండల కేంద్రంలో ఎంపీపీ నున్సావత్ పార్వతి చందు నాయక్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.. క్రిస్మస్ పర్వదిన ప్రతిఒక్కరూ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం,చిన్న పెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొనడం సంతోషకరమైన విషయం ఆమె తెలిపారు... ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ నూముల మల్లయ్య,ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు,క్రైస్తవ మత గురువులు క్రైస్తవ సోదరులు,తదితరులు పాల్గొన్నారు

## కైకాల సత్యనారాయణ మరణం తెలుగు జాతికి తీరని లోటు: కొత్త కురుమ శివకుమార్



తుర్కయంజాల్ వార్త మిర్రర్: సినీ, రాజకీయరంగాలలో తనదైన శైలిలో ప్రజ్ఞాపాటవాలతో ప్రజల్ని మెప్పించిన కైకాల సత్యనారాయణ మరణం తెలుగుజాతికే తీరనిలోటని టిపిసి ప్రధాన కార్యదర్శి కొత్తకున్న శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు . ఫిలింనగర్ లోని కైకల నివాసానికి వెళ్లి భౌతికాయానికి నివాళులర్పించారు. శివకుమార్ మాట్లాడుతూ తెలుగు సినీ రంగంలో సీనియర్ నటుడు, మాజీ ఎంపీ, అనేక పాత్రలతో 60 ఏళ్ల పాటు తెలుగు సినీ పరిశ్రమలో తిరుగులేని గొప్ప నటుడిగా మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్ అంటే కైకాల సత్యనారాయణే అనేంతగా ఆయన తన నటనతో అశేషాభిమానుల్ని సంపాదించుకున్నారని ప్రశంసించారు.

## భారత ఆర్మీ జవాన్లు మృతి చెందడం తీవ్ర విచారకరం...

**బీసీ రాజ్యాధికార సమితి ఛైర్మన్ దాసు సురేష్..**




హైదరాబాద్ వార్త మిర్రర్: ఉత్తర సిక్కిం లోని జమ ప్రాంతంలో ప్రమాదవశాత్తు 16 మంది భారత ఆర్మీ జవాన్లు మృతి చెందడం తీవ్ర విచారకరమైన విషయమని బీసీ రాజ్యాధికార సమితి చైర్మన్ దాసు సురేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీర జవాన్ల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అమరుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో ఆదుకోవాలి అని భారత ఆర్మీలో ఈ మధ్య తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో విపత్తు నివారణకై వెంటనే ప్రత్యేక తక్షణ రెస్క్యూ కమిషన్ను ఏర్పాటు చేయాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు



## రైతు హక్కుల సాధన సమితి చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షుడిగా మార్గం నరసింహ

చౌటుప్పల్, వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షుడిగా మార్గం నరసింహ ఎన్నికయ్యారు.సరిహద్దుల్లో సైనికులు దేశానికి కాపలా కాస్తుంటే దేశంలోపల ప్రజలకు కావాల్సిన ఆహారాన్ని పండిస్తూ రైతు దేశాన్ని కాపాడుతున్నాడని చౌటుప్పల్ మండల రైతు హక్కుల సాధన సమితి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మార్గం నరసింహ అన్నారు.చౌటుప్పల్ మండలంలో రైతుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి రైతుల సమస్యలపై పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు.తెలంగాణ రాష్ట్ర కమిటి నిర్ణయం మేరకు భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సప్పిడి లింగారెడ్డి బందరపు రాజు గౌడ్ సమక్షంలో చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షుడిగా ను నియమించడం జరిగింది.

## టియుడబ్ల్యూజే జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి




రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్: ఈనెల 30న జరగబోయే రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా బడంగ్ పెట్ పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లో తెలంగాణ యూనియన్ పార్కింగ్ జర్నలిస్ట్ రంగారెడ్డి జిల్లా మహాసభల అలాగే మంత్రి ని మహాసభకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పర్ శేఖర్ సాగర్ ప్రధాన కార్యదర్శి గాదం రమేష్ కోశాధికారి వెంకటేష్, మరియు స్థానిక జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది

## నాటు కోళ్ల పెంపకం అవగాహన సదస్సు లో మాట్లాడుతున్న సంస్థాన్ సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరి




యాదాద్రి వార్త మిర్రర్: నారాయణపురం రైతు వేదిక భవనంలో ప్రపంచ రైతు దినోత్సవ సందర్భంగా డైరెక్టరేట్ ఆఫ్ ఫౌల్టి రిసార్ట్స్ వారి ఆధ్వర్యంలో నాటు కోళ్ల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సికీల మెట్ల శ్రీహరి ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి పాల్గొని స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ క్షేత్రాలలో పంటలతో పాటు నాటు కోళ్ల పెంపకం కూడా చేసుకోవాలని ఆర్థికంగా బలపడాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోళ్ల పరిశోధన సంచాలనాలయం అధికారులు ఏ జీవో విజయ్ కుమార్ అబ్దుల్ భారీ గ్రామ రైతులు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేసినమేయర్

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దబాబి మల్లారెడ్డి గార్డెన్లో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అర్హులైన వారందరికీ కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు అనంతరం దివ్యాంగులకు వాహనాలను మరియు వినికిడి మిషన్ స్టిక్ లు మేయర్ చేతుల మీదుగా అందజేశారు



# ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కుట్రపూరితంగా కేంద్ర ప్రభుత్వం

**దేశంలో ఎక్కడా లేని విధంగా అన్నదాతల కోసం కల్లాలు నిర్మిస్తే కళ్ళలో నిప్పులు పోసుకుంటున్న మోడీ సర్కారు**

**వ్యవసాయ రంగంలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ**

**స్వతంత్ర భారతదేశ చరిత్రలో రైతులకి నేరుగా డబ్బులు అందించే రైతు బంధు కార్యక్రమం**

**రైతు బంధు,రైతు బీమా, 24 గంటల వ్యవసాయ ఉచిత విద్యుత్ సరఫరా వంటి అనేక చారిత్రాత్మక పథకాలు**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**






దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్: ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు.శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.... రైతులకు అత్యంత ఉపయుక్తంగా ఉన్న వ్యవసాయ కల్లాల నిర్మాణం కి ఖర్చుయిన 151 కోట్లను తిరిగి చెల్లించాలని అని అన్నారు.రైతులకు అనేక విధాలుగా ఉపయోగపడే ఈ కల్లాల నిర్మాణాన్ని కావాలనే కేంద్ర ప్రభుత్వం రాద్ధాంతం చేస్తుందని ఆయన విమర్శించారు. ఇంత మంచి కార్యక్రమం కోసం రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేసిన సహాయాన్ని ఉపాధి హామీ నిధుల మళ్లింపు అంటూ దుష్ప్రచారం చేస్తున్నదని ఆయన మండిపడ్డారు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ కార్యక్రమాలకు అనుసంధానం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పదుల సార్లు విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు ప్రభుత్వం తరఫున పలుమార్లు కేంద్రానికి లేఖలు సైతం రాశామన్నారు. పార్టీ తరఫున కూడా తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించామని ఆయన చెప్పారు. వ్యవసాయ అనుబంధ పనులను ఉపాధి హామీకి అనుసంధానం చేయడం పక్కనపెట్టి మొత్తం పథకాన్ని నీరు కార్చేలా అనేక షరతులు, కోతలను కేంద్ర ప్రభుత్వం కొత్తగా చేర్చిందన్నారు. గ్రామాలలో కొవిడ్ కష్టకాలం తర్వాతా ఉపాది అవకాశాలు తగ్గాయని, గ్రామీణ అర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుంటున్నా, కేంద్రం మాత్రం ఉపాధి హామీకి నిధులు తగ్గిస్తూ వస్తున్నదని విమర్శించారు. మరోపైపు పెరిగిన ఎరువులు పెట్రోల్ ధరలు, ఇతర ఖర్చుల పెరుగుదల వలన వ్యసాయరంగం పంట పెట్టుబడులు పెరుతున్నాయని, కనీసం ఇప్పుడైన రైతులను అదుకునేందుకు వ్యవసాయంతో ఉపాధి హామీని అనసంధానం చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో రైతులు కట్టుకున్న వ్యవసాయ కల్లాలతో కలుగుతున్న ప్రయోజనాలను పట్టించుకోకుండా తెలంగాణపై గుడ్డి వ్యతిరేకతతో ఆ నిధులను వెనక్కి ఇవ్వాలని మోడీ ప్రభుత్వం

మొండిపట్టు పట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అన్నదాతకోసం కల్లాలు నిర్మిస్తే%ా% మోడీ సర్కారు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నదని విమర్శించారు. తీర ప్రాంతాల్లోని రాష్ట్రాలలో చేపలు ఎండబెట్టుకునేందుకు ఇదే తరహా సిమెంట్ కల్లాలను ఉపాధి హామీ పథకంలో భాగంగా అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించిన విషయాన్ని కేంద్రానికి గుర్తు చేసినా పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతులంటేనే కేంద్రానికి గిట్టడం లేదన్నారు.వ్యవసాయ రంగంలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ రాష్టం అని ఆయన అన్నారు.స్వతంత్ర భారతదేశ చరిత్రలో రైతులకి నేరుగా డబ్బులు అందించే రైతు బంధు కార్యక్రమం అని ఆయన అన్నారు.రైతు బంధు,రైతు బీమా, 24 గంటల వ్యవసాయ ఉచిత విద్యుత్ సరఫరా వంటి అనేక చారిత్రాత్మక పథకాలు అని ఆయన తెలిపారు.750 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలో నిర్మించాలనుకున్న 79000 వ్యవసాయ కల్లాల నిర్మాణాలను మోడీ ప్రభుత్వం అడ్డుకుందన్నారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,నోముల భగత్,భాస్కర్ రావు,ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి,కార్పొరేషన్ చైర్మన్లు,మున్సిపల్ చైర్మన్లు,ఎంపీపీలు,జడ్పీటీసీలు,పీ ఏ సీ ఏస్ చైర్మన్లు,రైతు బంధు అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు,పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో సెస్ ఎన్నికలు ప్రారంభం



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉన్న సెస్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. 15 మంది డైరెక్టర్లను ఎన్నుకునేందుకు పోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. ఎన్నికల బరిలో మొత్తం 75 మంది ఉండగా.. 87,130 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 202 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనున్నది.ప్రతిష్ఠాత్మక సెస్ ఎన్నికలు ఇవాళ జరుగుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉన్న సెస్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు అందేలా చేసేందుకు డైరెక్టర్లను ఎన్నుకుంటారు. ఈ ఎన్నికల్లో సెస్‌లో నమోదై ఉన్న విద్యుత్ వినియోగదారులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు.కాగా, వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పోలింగ్ తీరును రాష్ట్ర కోఆపరేటివ్ ఎన్నికల అథారిటీ సుమిత్ర, సెస్ ఎన్నికల అధికారి మమత పరిశీలించారు. బూత్‌లోని సిబ్బందితో మాట్లాడి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. సిరిసిల్ల శివనగర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు. పలు ప్రాంతాల్లో ఉదయం నుంచే వినియోగదారులు ఓటు వేసేందుకు బారులు తీరారు.

## మెదక్ పట్టణంలో కారు బీభత్సం.. ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు దుర్మరణం

మెదక్ పట్టణంలో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఉదయాన రోడ్లు శుభ్రం చేసేందుకు వచ్చిన పారిశుద్ధ్య సిబ్బందిపైకి కారు దూసుకెళ్లింది. దాంతో ఇద్దరు కార్మికులు మృత్యువాత పడగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన మెదక్ పట్టణంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద జరిగింది. శనివారం తెల్లవారు జామున 5 గంటలకు పారిశుద్ధ్య కార్మికులు రోడ్లు ఊడ్చేందుకు సిద్ధమయ్యారు. ఇంతలో రాందాస్ చౌరస్తా నుంచి వేగంగా దూసుకొచ్చిన ఆల్టో కారు (నంబర్ టీఎస్35 ఎఫ్ 9766) వారిని ఢీకొట్టింది. కారు బలంగా ఢీ కొట్టడంతో దాయర వీధికి చెందిన నర్సమ్మ అక్కడికిక్కడే దుర్మరణం చెందింది. చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ యాదమ్మ అనే మహిళ మృతి చెందింది. మరో ముగ్గురు కార్మికులు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మెదక్ డీఎస్పీ సైదులు, పట్టణ సీఐ మధు, రూరల్ సీఐ విజయ్ కుమార్, ఎస్ఐలు మల్లారెడ్డి, విఠల్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ఒకేసారి ఇద్దరు మున్సిపల్ కార్మికులు చనిపోవడంతో మెదక్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితులకు న్యాయం చేయాలని కార్మికులు పోలీసులను కోరారు. ప్రమాదానికి కారణమైన కార్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## హజ్రత్ సయ్యద్ మదర్ సాహెబ్ గంధం ఊరేగింపులో బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్:ఆలేరు పట్టణంలో హజరత్ మదర్ సాహెబ్ గంధం ఊరేగింపు ఉత్సవాల్లో పాల్గొని ప్రార్థనలు చేసి గంధం ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మైనార్టీ సోదరులు ఆలేరు ప్రజలు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు గాయపడి కుంబం

**అశోక్ రెడ్డి పరామర్శించిన ..బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ ఈరోజు తిరుమల నగర్ రోడ్ నం.8 లోని కుంబం అశోక్ రెడ్డి ప్రమాదవశాత్తు గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్నందున వారి స్వగృహంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మరియు కాలనీ ముఖ్య నాయకులు కాట్ల యాదయ్య గౌడ్ వెంకటేష్ గౌడ్ రాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సుదర్శన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మహేశ్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలు నాయక్ వినోద్ నాయక్ మరియు పెద్దలు కలిసి పరామర్శించడం జరిగింది..

# ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా దూసుకుపోతున్న ఎమ్మెల్యే.. దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్: ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలో దాదాపు 4 కోట్ల 62 లక్షల 48 వేల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఆదర్శ్ నగర్ నందు 29 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన.రోడ్డు మరమ్మతుల్లో భాగంగా నాగోల్ విలేజ్ నందు 85 లక్షల రూపాయల వ్యయంతో లక్ష్మీ నగర్ కాలనీ ఆనంది ఎంక్లేవ్ అయ్యప్ప కాలనీ సౌత్ ఎండ్ పార్క్,సాయి సప్తగిరి కాలనీ,రాక్ టౌన్ కాలనీ శివపూరి కాలనీ శ్రీనివాస కాలనీ నూతన సీ.సీ. రోడ్లకు శంకుస్థాపన.అరుణోదయ కాలనీ దగ్గర రోడ్డు మరమ్మతుల నిమిత్తం సీ.సీ.రోడ్డు నిర్మించడానికి సుమారుగా 55 లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన బండ్లగూడా శ్రీనివాస కాలనీ నందు 17.5 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన.రాజ్యలక్ష్మి కాలనీ నందు బి.టి.రోడ్డు పనులకు 36 లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన. లక్మి నర్సింహా కాలనీ నందు నందు నూతన యూ.జీ.డి.పనులకు 40 లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన. న్యూ ఫతుల్ల గూడ నందు సబ్ సీ.సీ.రోడ్లకు 64 లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన. నువ్వులబండ నందు 20.5 లక్షల రూపాయల వ్యయంతో నూతన యూ.జీ.డి. పనులకు శంకుస్థాపన..బ్లైండ్ కాలనీ నందు 19.7 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన..జైపూరి కాలనీ లాస్ట్ బస్ స్టాప్ వద్ద సీ.సీ.రోడ్డు పనులకు 19.7 లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన.జైపూరి కాలనీ కమ్యూనిటి హాల్ వద్ద నూతన యూ.జీ.డి. పనులకు 6 లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన. ఆప్కో కాలనీ నందు సబ్ సీ.సీ.రోడ్లుకు 70 లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన. ఈ



సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యం అని పనులు వెంటనే ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి అరుణ సురేందర్ యాదవ్,డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి గణేష్ యాదవ్ తూర్పాటి కృష్ణ మహేందర్ జంగయ్య కవిత శిల్పరెడ్డి సుధాకర చారి కట్ట ఈశ్వరయ్య సతీష్ రంజిత్ గౌడ్ యాదగిరి మరియు పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు మరియు నాయకులు డివిజన్ కమిటీ సభ్యులు ఉద్యమకారులు కార్యకర్తలు, మహిళలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారం దక్కాలి

**బహుజన్ వాలంటరీ ఫోర్స్ బివిఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ సభావాట్ బాబు నాయక్**

ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 23: సమాజంలో అధిక శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కేలా పోరాడాలని బహుజన వాలంటరీ ఫోర్స్ రాష్ట్ర కో-కన్వీనర్ బాబు నాయక్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చేరుకున్న సందర్బంగా బివిఎఫ్ రాష్ట్ర కో - కన్వీనర్ బాబు నాయక్ కు నియోజకవర్గ అధ్యక్షులు గ్యార మల్లేష్ స్వాగతం పలికారు. బహుజనులు అన్ని రంగాల్లో ముందజలో ఉండేలా ఐక్యమత్యంగా కృషి చేయాలన్నారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ పరిధిలో బివిఎఫ్ నూతన కమిటీలు ఇబ్రహీంపట్నం బివిఎఫ్ అసెంబ్లీ కో కన్వీనర్గా పంది రాము, యాచారం మండల బివిఎఫ్ కన్వీనర్గా ధార రాఘవేందర్, కో కన్వీనర్గా కొప్పు వంశీ, అబ్దుల్లాపూర్ మెట్ మండల బివిఎఫ్ కన్వీనర్ గా గడ్డం దను, కో కన్వీనర్ గా ఇరుగు శ్రీకాంత్, ఆదిభట్ల మున్సిపాలిటీ కన్వీనర్ గా బంగారిగల్ల సంజయ్ ఖన్నా, కో కన్వీనర్ గా నర్శగల్ల రుధిర్,లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర ఈ సీ మెంబర్ బొళ్ళ గణేష్ ముదిరాజ్ ,రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ గ్యార జగన్ గారు జిల్లా అధ్యక్షులు లింగం స్వేరో , అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గోపగల్ల దాస్, అబ్దుల్లాపూర్



మెట్ మండల కన్వీనర్లు బంగారి మైసయ్య , పచ్చల జంగయ్య , పి. మురళీ, మంచాల మండల కన్వీనర్ వంగాల కృష్ణ ప్రసాద్, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు బంగారిగల్లా మహేందర్ , పంది పెంటయ్య , తదితరులు పాల్గొన్నారు.

# ముంబై వలస కార్మికులను మోసం చేసిన కెసిఆర్

**బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి అందోజు శంకరాచారి**

వార్త మిర్రర్, ప్రతినిధి : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే వలస కూలీలకు వలసలు ఉండవని చెప్పిన సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నమ్మి వలస కూలీలు మోసపోయారని బి ఎస్ పి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ ఆందోజు శంకరాచారి తెలిపారు. ఈ సందర్భంగా శంకరాచారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధనలో కీలక భూమిక పోషించిన ముంబై వలస కూలీల పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కూలీల సమస్యలు తెలుసుకునేందుకు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ నాయకులు జిల్లా ఇన్చార్జ్ కొండమడుగు రాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ అందోజు శంకరాచారి, ఏర్పుల అర్జున్ లతో కూడిన సభ్యుల బృందం ముంబై లో మూడు రోజుల పర్యటన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ వలస కూలీలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమకు తెలిపినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ముంబైకి దాదాపు 5 లక్షల మంది బతుకుదెరువు కోసం వలస వెళ్ళినట్టు, మునుగోడు నియోజకవర్గం నుండి దాదాపు 20,000 మంది అక్కడ వలస కూలీలుగా జీవిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ వలస కూలీలు 180 సంఘాలుగా ఏర్పడి 280 కార్యక్రమాలు నిర్వహించారని కానీ ఉద్యమ సమయం నుండి ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడు కూడా తమ గోడు వినలేదని వారు వాపోయినట్లు తెలిపారు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్లేసే యంత్రాలుగా మమ్మల్ని వాడుకుంటున్నారని అన్ని పార్టీల నాయకులను వారి ప్రవర్తనను వలస కార్మికులు దుయ్యబట్టారని అన్నారు. ముంబై వలస కార్మికులు ప్రధానంగా ఈ రాజకీయ నాయకులు కోరుతున్న సమస్యలు వలస కార్మికుల పిల్లలకు స్థానికత మీద వచ్చే విధంగా లోకల్ నాన్ లోకల్ సర్టిఫికెట్లను మంజూరు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారని పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గం నుండి వలస వెళ్లిన కార్మికులను తిరిగి రప్పించి ఇక్కడి



కంపెనీలలో ఉద్యోగాలు ఇవ్వాలని లేదా వారికి వలస బందును ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో నార్కట్ పల్లి నుండి ముంబైకి ప్రతిరోజు నడిచిన బస్సులు వెంటనే పునరుద్ధరించి స్లీపర్ బస్సును నడపాలని డిమాండ్ చేశారు. వలస కార్మికుల సౌకర్యార్థం ప్రతిరోజు నడుస్తున్న విశాఖ ఎక్స్ప్రెస్ ను రైలును భువనగిరిలో ఆపాలనారు. ముంబై వలస కార్మికులకు స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించినట్లయితే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బహుజన సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ అందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భువనగిరి జిల్లా ఇంచార్జ్ కొండమడుగు రాజు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బుట్ట శివ, కోశాధికారి కత్తుల పరమేష్, మహిళా కన్వీనర్ పద్మ యాదవ్, మస్కు నరసింహ, దోనూరి కృష్ణారెడ్డి, మరి కూడా మండల అధ్యక్షుడు గిరి నరసింహ, కాకుమాను సత్యనారాయణ, గడ్డం కృష్ణ, కత్తుల నరసింహ, మహేష్ రాజు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య మా హక్కు తొలిమెట్టు ఎఫ్ ఎల్ ఎన్

- **మండల స్థాయి బోధనోపకారణాల ప్రదర్శన (టి ఎల్ ఎం) మేళ**
- **జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్**




తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 23: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో వున్నా 42 ఉన్నత పాఠశాలలో ఎంఈఓ సర్దార్ నాయక్ అధ్యక్షతన బోధనోపకారణాల ప్రదర్శన మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తలకొండపల్లి మండల జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బలోపేతం కావాలని,పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒకటే అన్నారు అదేవిదంగా చదువు చెప్పే గురువులందరికీ పాదాభివందనాలు తెలియజేశారు మీరందరూ ఈ మానవ జన్మ సార్థకమైనట్టుగా భావించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,సర్పంచులు లలిత జ్యోతయ్య,లక్ష్మణ్



నాయక్,రమేష్,రఘుపతి,బక్కి కుమార్,ఎంపిటిసి అంబాజి,సుదాకర్ ,మండలం కో ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్,సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్,దేవ్లా నాయక్ ,ఉప సర్పంచ్ అజీజ్ ,మరియు వివిధ గ్రామాల పాఠశాలలో చదువును బోధిస్తున్న ఉపాధ్యాయ బృందం మరియు వివిధ గ్రామాలనుండి వచ్చేసిన నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణలో అన్ని మతాల పండుగలను ఘనంగా జరుపుకోవాలనది కేసీఆర్ లక్ష్యం

**సంస్థాన్ సర్పంచ్ సికీలామెట్ల శ్రీహరి**

యాదాద్రి వార్త మిర్రర్: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ శ్రీహరి సభను ఉద్దేశించి మాట్లాడుతూ క్రిస్మస్ సెలబ్రేషన్ సభకు విచ్చేసిన అందరికీ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి కులమత భేదాలు లేకుండా అన్ని మతస్తులు జరుపుకునే పండుగలని ఘనంగా జరుపుకోవాలని ప్రభుత్వం తరఫున దుస్తుల పంపిణీ కార్యక్రమం ప్రతి ఏటా జరుగుతుందని కేసీఆర్ అన్ని మతాలను సమానంగా చూస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి గ్రామ అధికారులు ప్రజా ప్రతినిధులు క్రైస్తవ మత గురువులు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు



ఈరోజు రాజాపూర్ మండల కేంద్రంలో రాయల్టీ హౌస్ ప్రారంభానికి విచ్చేసిన డైనమిక్ లీడర్ అభిమన్యు రెడ్డి గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి డ్యూటీ సర్పంచ్ అల్లే శీను రైతుబంధు అధ్యక్షుడు ఏ నరసింహులు మజీద్ అధ్యక్షుడు అబ్దుల్ ఆరిఫ్ ప్రారంభోత్సవం చేశారు

# అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొన్న -చిగిరుంత నర్సింహ రెడ్డి



రంగారెడ్డి రూరల్,వార్త మిర్రర్: బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ గ్రామంలో కార్పొరేటర్ ప్రభాకర్ రెడ్డి నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొన్న మన ప్రియతమ నేత నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకులు చిగిరుంత నర్సింహ రెడ్డి బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ మనోహర్ సుదర్శన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ రద్దుపై ధర్నా.

**డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రం అందజేసిన మైనార్టీ నాయకులు**

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్:మైనార్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ రద్దుపై తహసీల్దార్ కార్యాలయంలో మైనార్టీ సోదరులతో కలసి డిప్యూటీ తహశీల్దార్ కి వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ దేశంలో మైనార్టీల స్కాలర్ షిప్ లను రద్దు చేస్తూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం సరైన పద్ధతి కాదన్నారు.మైనార్టీల స్కాలర్ షిప్ రద్దు విషయం కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి మైనార్టీ విద్యార్థులకు న్యాయం చేయాలని బిజెపి కేంద్ర ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ ఖాన్,మజీద్ అధ్యక్షుడు అమాన్,అడ్డు,మస్సుద్,వాజిద్,శమ్ము,రిహజ్,షాదక్ తదితరులు

